# ప్రజాఉద్యమమే పర్యావరణానికి రక్షణ

కాటన్‌దొర గోదావరి బరాజ్ కట్టించి డెల్టాను సస్యశ్యామలంగా చేయడానికి సం కల్పించిన కాలంలోనే (1880) బ్రిటిషు ప్రభుత్వం అడవిలో ఎక్కువభాగం రిజర్వ్‌చేసి గిరిజనులను తరిమివేయడం ప్రారంభించింది. 25 ఎకరాల పల్లం గల రైతు వరి పండించు కోడానికి, కొబ్బరితోట వేసుకోడానికి పథకాలు వేశామేకాని అడవిలో గిరిజనుడికి పాతిక ఖైదురు పిడెంల యాజమాన్యం అప్పగించడానికి ఈనాటికీ మనం సిద్ధంగా లేము.

జిల్లాలో ప్రధాన నగరాలకు మన్యం 100-50 కి.మీ దూరమే అయినా ఏజెన్సీ అంటే ఉద్యోగుల దృష్టిలో ద్వీపాంతర శిక్ష; వ్యాపారస్తులకు భూబకాసురులకు భోగభూమి పలాయన వాదులకు మలేరియా, నరబలి, చేతబడి, అడవి జంతువులు, శాంతి భద్రత భయం, మన జిల్లా సుదీర్ఘ స్వాతంత్ర్య చరిత్రలో ఒక్క శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర తప్ప గిరిజనుల గోడు పట్టించుకున్న గాంధేయవాది కానరాదు.

ఫలితంగా నేడు అడవి నశించింది. కొండలు విరిగి పడుతున్నాయి. మనం సగర్వం చాటుకునే "అన్నపూర్ణ" డెల్టాకు వరద ప్రమాదం పెరిగింది. జలవిద్యుత్తు మందగించింది జాతీయ పార్టీలే పదవులను గెల్చుకుంటున్నా ఏజెన్సీ రాజకీయాల దారి వేరయింది.

ఏడవ పంచవర్ష ప్రణాళికా (1985) కాలం నుండి బాధ్యత నెత్తిన వేసుకొ అధికారులు గిరిజన సంక్షేమంలోకి రావడం 1987లో జిల్లాలో ఏజెన్సీప్రాంతం ఒ రెవిన్యూ సబ్ డివిజన్‌లోకి రావడంతో, ఫారెస్టువారి వేధింపులు తగ్గాయి. భూమి అప్పగిం ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ఇదే సమయంలో ఏజెన్సీని ఆనుకుని ఉన్న 49 గిరిజ గ్రామాలు మూడు మండలాలలోకి చీలిపోయాయి. ఏజెన్సీలో 20 శాతం సారవంతమై భూములు ఇంకా ఆక్రమణలోనే ఉన్నాయి, ప్రధానమైన కొన్ని భూస్వాముల కుటుంబా ఇంకా బోగస్ కుల పత్రాలతో నెట్టుకొస్తున్నారు. కొత్తగా నీటి వసరులు కల్పించిన గిరిజను పొలాలను స్థితిపరులైన సాటి గిరిజనులే దేవర వెలమలకోట చెరువుకింద, తాదేపల్లి పోతుకొండలలో కొనేశారు. దుంపతోటలు - పోగాకు పంటలకు కౌలు కిచ్చి పొలాలు ఇక తిరిగి రావు. రిజర్వ్ అడవిలో ప్లాంటేషన్లు వెలిశాయి. అట ఫలసాయం వసిపోయింది.

భూమిని అడవిని కోల్పోయిన గిరిజనుడికి అటవీశాఖలో, కలప వెదురుడుంగ దగ్గర, పేపరుమిల్లుల్లో కూలీ, రోడ్డుమీద పుల్లలమ్ముకోవడం జీవనాధారమైనాయి. దా కోసం జరుగుతున్న దాగుడుమూతలాటలో గిరిజనుడు కీలుబొమ్మ అయిపోయినాడు. కా క్రమం అతని చేతిలో లేదు.

ప్రతి సంవత్సరం అటవీశాఖ ఏప్రిల్ ఒకటవ తేదీనే కూలీరేట్లు పెంచుతుంది. వ్రతంమీద "కాన్ఫిడెన్షియలా" అని వ్రాసి దాచిపెట్టుకుంటారు. దీంట్లో రాసుకున్న రేట్ల ఏవయినప్పటికీ ఒప్పందాలు మాత్రం వాటి దారిన అని జరిగిపోతూంటాయి. కాపీ పం పూర్తిగా రాలిపోయినా సరే ఊరుకుంటారుకాని కూలీ పెంచే విధానాలను ప్రకటించరు.

1984 నుండి అటవీ రంగంలో కనీస వేతనాలను కార్మికశాఖ సవరించలేదు. ఈ లోపాన్ని చూపుతూ హైకోర్టులో సంవత్సరం క్రితం వేసిన పిటీషన్ ఈనాటికీ విచారణ రాలేదు. 1984లో నిర్ణయించినదానికంటె తక్కువ వేతనం చెల్లించినందుకు ఫారెస్టుమేస్త్రీ లేబరుకోర్టుకు పోయి అటవీశాఖ నుండి రు. 50,000/- పేదా రాబట్టుకొన్నాడు. వరి పే మంది రోజుకూలీల సంగతి - వాళ్ళు ఏ కోర్టుకు వెళ్ళలేరు. వాళ్ళ ఖర్మ అంతే.

(పేదరు)మిల్లులది గోడమీద పిల్లివాటం ఎటు లాభం ఉంటే వారు అట్లా మొగ్గుతారు అడవిలో కూలీలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులలో పనిచేస్తుంటారు. పనిలో ప్రమాదాలకు పరిహారం, లారీ ప్రయాణాల్లో ప్రమాదాలకు పరిహారం వస్తుందని కొందరికి తెలిసినా వారికది ముట్టదు. సీలేరు అవతల ఒరిస్సా లేబరును కాంట్రాక్టర్లు వీలైనంత దోచుకొని కూలీ ఎగ్గొట్టి అడ్రసు చెప్పకుండా పోతుంటారు,

ఇలా కూలీకోసం నెలల తరబడి సమ్మెలు జరగడంవల్ల - పనులుపూర్తికావడానికి. వీలుగా జూన్ 30 దాకా కూపీలు తెరచి ఉంచుతున్నారు. జూన్ 30 దాటాక ప్రారంభించే కొండవాడి వ్యవసాయం అదును తప్పిపోతున్నది. భూసారం క్షీణించిపోతున్నది.

ప్రతి సంవత్సరం 10 0/0 ధరల పెరుగుదల సాధారణం. ఆమాత్రం కూలీ పెంచడానికి ప్రభుత్వ శాఖల మధ్య - ప్రజల మధ్య ఈ దాగుడుమూతలెందుకు ? ఈ సమ్మెలు ఈ ఇబ్బందులు బట్వాడాలు తిప్పటలు వీటిల్లో వృధా అవుతున్న మానవశక్తి - దీనికి పర్యావరణం చెల్లిస్తున్న మూల్యమెంత !

60 0/0 కాంట్రాక్టర్లకు ఎక్కువ రేట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కాని కనీస వేతనాలను అమలు పరచడం మా పనికాదు అంటారు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగంవారు. చట్టాలను తాము అమలుచేయలేని శాఖలు ఇతర శాఖలలో యాజమాన్యాలలో జరిగే అవకతవకలనుండి గిరిజనులను ఏం కాపాడగలవు ?

## ఫారెస్ట్ రాజ్యం-పర్మిట్ల రాజ్యం; లారీలున్నవాడికి-దోచిపెట్టే రాజ్యం.

ఏజెన్సీలో గల రెవిన్యూ భూములలో గల వుల్లను అటవీశాఖ పర్యవేక్షణలో నరికించి అమ్మగా వచ్చిన సొమ్ము గిరిజన పట్టాదారు - ప్రాజెక్టు ఆఫీసరు జాయింట్ ఖాతాలో వేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులు అమలు పరుస్తామని సభాముఖంగా పత్రికలలో రెవిన్యూ గిరిజన సంక్షేమ అధికారులు ప్రకటించారు. అటవీశాఖ ఈ ప్రతిపాదనలను పట్టించుకోలేదు సరిగదా గత 3, 4 నెలల్లో సర్వేయర్ యం. ఆర్. ఓ.ల సర్టిఫికెట్ మేరకు వందలాది రవాణా పర్మిట్లను అటవీశాఖ మంజూరు చేసింది. ఆ పర్మిట్లలో రవాణా కంట్రాక్టర్లు అయినకాడికి అడవి నరికిపారేస్తున్నారు. ఇటువంటివి అదుపుచేసే శ్రమకు దూరంగా మూడు లాగింగ్ డివిజన్లు రాజమండ్రిలో ఉన్నాయి.

ప్రతి సంవత్సరం వందలాదిమంది కాంట్రాక్టర్లను అటవీ అభివృద్ధి సంస్థ లోపలి కూపుల్లో వుల్ల పోగుచేసుకొని రవాణా చేసుకునేందుకు అనుమతిస్తున్నది. ఈ యేడు ప్లాంటేషన్లలో మోళ్ళుతీసి కూపుల్లోనే బొగ్గుగా మార్చుకోవడానికి అనుమతిస్తున్నట్లు తెలిపింది. ఇక చెట్లన్నీ ఆ బట్టీలలోకి తరలిపోతాయి. పట్టుకొనే జాడకూడా దొరకదు.

ఈ చిల్లర వ్యాపారులు వుల్లి షాహుకార్లు - కాంట్రాక్టర్లు - నిరుద్యోగులు ఏజెన్సీలోని చిన్న చిన్న గ్రామాలు సంఘ వ్యతిరేక కలాపాలకు నిలయంగా మారుస్తున్నారు. ఎంతోమంది స్త్రీలు వీళ్ళవల్ల మోసపోతున్నారు.

## అడవిని దోచేది మిల్లులు - మొక్కలు పెంచేది పేదలు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆచార్యుడు శ్రీ మాధవ్ గాడ్గిల్ అటవీశాఖ వెదురు నరికించే విధానాలు ఏమాత్రం శాస్త్రీయమైనవి కానందువల్లనే వెదెరు నశిస్తున్నదని గత పదేళ్ళుగా హెచ్చరిస్తున్నారు. మార్కెట్ ప్రమాణం తూకం, అటవీశాఖ ప్రమాణం కొలత. ఈ తేడా కూడా ఎన్నో మోళీలను ఆస్కారమిస్తున్నది.

ఇన్ని లొసుగులు, రహస్యాలు, అశాస్త్రీయ విధానాలకు నేలవైన అటవీ యాజమాన్యాన్ని గూర్చి ఇతర శాఖలలో - ఆసక్తిగలవారితో చర్చలద్వారా అపోహలను తొలగించకుండా, ఇవేళ అడవిని పెంచుదాం అని పిలుపు నిచ్చి ఉపయోగంలేదు. ఇంతకంటె ఆత్మవంచన ఉండదు. ఈ లోపభూయిష్టమైన విధానాలను గడుసుగా ఉపయోగించుకొని మిల్లులు

కాంట్రాక్టర్లు పరిఢవిల్లుతుంటే సామాన్యుడికి అడవిని కాపాడు అని ఏ మొహం పెట్టుకొని ఉపదేశాలివ్వగలం! ప్లాంటేషన్‌లో పుల్ల, కూపుల్లో పుల్ల, సామాజిక అడవుల పథకం కింద గుజ్జు కలపజాతులు మొత్తం మొత్తంగా మిల్లులకే పోతున్నవి. వంటచెరకుకోసం ఎప్పటి లాగే అడవిమీద పడుతున్నారు ప్రజలు. ఈ డిమాండ్ - సప్లయిలను పిడగొట్టడం ఎలాగా!

ప్రభుత్వం విధానాలు లోపభూయిష్టంగా ఉండడం సహజమే. అటవీశాఖ ఇచ్చిన నరుకు లైసెన్స్‌కు ఎదురుతిరిగి చెట్లు కాపాడిన చిప్కో ఆందోళనను ఈనాడు ఆ శాఖవారే ఆదర్శప్రాయంగా భావిస్తున్నారు. అడవి నశిస్తే పొయిలోకి పుల్లలు - తాగడానికి - బట్ట ఉతుక్కోడానికీ నీళ్ళు - దారిన నడిచేటప్పుడు నీడ - దొరికితే పండు ఫలం - అడివీ ఫలసాయం - ఇంటికి కలప ఉన్నవారికంటె బీద ప్రజలకే ఇవి ఎక్కువ అవసరం. ఎవరు ఏ ఆర్డరు పట్టుకొచ్చినా - ఏం జులుం చేసినా ప్రజలు ఎదురు తిరిగితే చెట్టు నరికే ధైర్యం ఎవరికీ లేదు. కాబట్టి ఎవరికీ భయపడకు; చెట్టును కాపాడడంలో విజయం నీదే, ఎటువంటి ఉత్తర్వులైనా - నీవు జీవించే హక్కుముందు తలవొగ్గాల్సిందే.

పర్యావరణంలో చిన్న విషయంలోనైనా మనం మొదట్లోనే శ్రద్ధ వహించకపోతే అనర్థాన్ని ఎన్నటికీ పూరించలేం. ఒకప్పుడు ఇళ్ళు నేసుకునే కోపిరిగడ్డిని కొని అడ్డతీగలలో కొన్ని కుటీరపరిశ్రమలు పేపరుమిల్లులకు వెదురుకట్టలు కొట్టేటాప్పుగా తయారుచేసి సరఫరా చేసేవి. ఈ గడ్డి నశించింది. కుటీరపరిశ్రమలు మూతపడ్డాయి. కాని ఇంటికి గడ్డిలేక ఇపెక ఇండ్ల కాలనీలకు ఆశపడాల్సి వస్తున్నది. ఈకాలనీలకోసం ఊరిచుట్టూఉన్న కలపంతా నరికి మళ్ళీ అనేకవిధాలా నష్టపోయేది మనమే. ఈ ఇళ్లు ఎంతకాలం ఉంటాయో తెలియదు. మళ్ళీ గడ్డి పెంచే ఉద్దేశ్యం ఎవరికీ లేదు. ముందు ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో!

పోలవరం ఇచ్చంపల్లికి - కోయజాతి మొత్తం బలి.

గనులన్నీ కొండల్లోనే ఉన్నాయి. తక్కువ వెడల్పులో ఆనకట్టలు కట్టడానికి అనువైన స్థలాలు కూడా కొండల్లోనే ఉన్నాయి. కాబట్టి గిరిజనులను తరిమివేయక తప్పదు. పరిహారంగా డబ్బు, ఇళ్ళకాలనీలు తప్ప మునిగిపోయే భూమికి బదులుగా పల్లంలో భూమి ఇవ్వడం కుదరదు అని ప్రభుత్వాలు తెగేసి చెపుతున్నాయి.

కోరాపుట్ జిల్లాలో పరిశ్రమలవల్ల - గనులవల్ల - సర్వస్వం కోల్పోయిన గిరిజనులు, దిగువ, ఎగువ సీలేరు - బలిమెల మాచ్‌ఖండ్ ప్రాజెక్టులు కట్టినందువల్ల తరలిపోయిన సామంతులు వేరేదారిలేక అడవులు నరికి పోడు చేస్తున్నారు. వీరు చేసేది రిజర్వులో పోడు కాబట్టి కేంద్ర ప్రభుత్వం వీరి గోడు పట్టించుకొనేదాకా వీరిబాధ ఎవరికీ పట్టదు. ఇటువంటి దుస్థితికి ఏ ప్రాంతంలో ఏ జాతికీ పట్టకూడదు.

మునిగిపోయే భూమికి భూమిగాని ఉద్యోగాలు గాని ఇస్తే ప్రోజెక్ట్ ఖర్చు పెరుగుతుందని యాజమాన్యాలు అంటున్నాయి. ప్రాజెక్టు ఖర్చు తగ్గడానికి ప్రజలెందుకు బలికావాలి? ఖర్చుగిట్టుబాటు అవుతేనే ప్రాజెక్టులు కట్టండి. ఒకడి నోట్లో మన్ను - ఇంకొకడి నోట్లో జున్ను - అభివృద్ధి విధానం కారాదు. తూర్పు గోదావరి ఏజన్సీలో పోలవరం ఆనకట్ట మీద సుమారు 70 గ్రామాలు మునిగిపోతాయి వాటికి భూమికి బదులు భూమి అడిగేముందు ఒక మాట మనం గుర్తుపెట్టుకోవాలి. ఈనాడు గిరిజన ప్రాంతంలో మధ్యతరహా రిజర్వాయర్లు అనేకం ప్రారంభిస్తున్నారు. భూపతిపాలెం రిజర్వాయర్ (తూర్పు గోదావరి) జల్లేరు ప్రాజెక్ట్ (పశ్చిమ గోదావరి) సాత్నాలా (అదిలాబాదు) గుండ్లవాగు ప్రాజెక్ట్, పెదవాగు ప్రాజెక్ట్, తలిపేరు ప్రాజెక్ట్ (ఖమ్మం) మొదలైనవి. వీటికింద మునిగిపోయే గ్రామాలకు ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం భూమికి భూమిరాదు. వేరే ఏవో పథకాలు చూపెడతారు. కాని వారికి భూమికి భూమి ఇప్పించినపుడే పెద్ద ప్రాజెక్టు కిందకూడా భూమి కావాలని అడగడానికి నైతికంగా అర్హత ఉంటుంది.

## గ్రామ స్థాయిలో చైతన్యమే - అభివృద్ధి పునాది.

బలహీనవర్గాల సంక్షేమం మధ్యతరగతి వర్గాలకు లాభదాయకమైన ఉపాధిగా - పేదప్రజలకు వేసే బిచ్చంగా మారింది. ఎంత నిధులు ఎక్కువ విడుదలైతే అంత హుడా హుండి పెట్టుబడిదారీ పోకడలు పెరుగుతుంటాయి. ఫలితంగా కూలీలు కాంట్రాక్టరు చుట్టూ, చదువుకున్నవాళ్లు ఉద్యోగాల కోసం; స్థితిపరులు కాంట్రాక్టులు, లైసెన్సులకోసం - సబ్సిడీల కోసం తిరుగుతుంటారు. సామాన్యుడిస్థాయిలో ఒకపక్క కూలి బతుకు - మరొక ప్రక్క ప్రభుత్వం ఇచ్చే పథకాలలో వనరులు పెంచుకోవడం- ఈరెండిటికీ లంగరు కుదరదు. ఇన్ని వత్తిడుల మధ్య బతుకు ఆలోచన క్రమంగా పరాధీన మౌతుంది. గిరిజనుడు కూలివాడుగా కాదు - పనివాడుగా మారాలి.

ఆవేశ గిరిజనుల అభివృద్ధి కోసం సభలలో దొర్లే ఉపన్యాసాలలో దిగువ ప్రజల ప్రేరణ ప్రభావం బాగా కనిపిస్తుంది. నాయకులు చిత్ర విచిత్రమైన కోరికలు వల్లిస్తూ తమ ఆలోచనలకు తామే మురిసిపోతూ ఎదుటివారి మెప్పుకోసం అంగలారుస్తుంటారు. ఊళ్ళో నర్సు ఉన్నది లేనిది పట్టించుకోని నాయకుడు - మీటింగ్‌లో ఊళ్ళో ఆసుపత్రి కావాలని అడుగుతాడు. ఊరికి రోడ్డు కావాలని అడుగుతాడు కాని ప్రజలు మాత్రం అడ్డుదారుల ద్వారా దిగుతుంటారు. రోడ్డు వస్తే జీపులో వెళ్ళి నాయకులు అధికారులు తరచు పథకాలు పర్యవేక్షణ చేయవచ్చు ననుకుంటారు. ఊళ్లో స్కూల్లో ఉన్న టీచరు సరిగా చెప్పడం లేదు - ఆశ్రమ స్కూలు పెడితే బాగుంటుందని వాదిస్తాడు. చెక్‌డాంలు పని చేయడం లేదు కాబట్టి రిజర్వాయర్‌లు కావాలి అంటారు. ఊళ్ళో సోలార్ లైట్ వెలిగించుకోవడం తెలుసుకోరు గాని జలపాతం దగ్గర పవర్‌హౌస్ కట్టి ఏజన్సీ అంతా వెలిగించాలంటారు. చుట్టు ఉండే భజనగాళ్ళు బాగా అడిగావు అంటూ అదే ధోరణిని ప్రోత్సహిస్తారు. ఇలా ప్రజలు ఎంత పెద్ద పథకాలు అడిగితే అంత సొమ్ము అప్పుగా తీసుకురావడానికి అవకాశం దొరుకుతుంది. ఆ స్కీమ్ శాంక్షన్ చేస్తున్నాం. ఈ స్కీమ్ అప్పు తెస్తున్నాం. అంటూ పబ్బం గడుపుకోవచ్చు. అంతేతప్ప ఉన్నవి ఎందుకు పని చేయడం లేదు! వాటిని ఎలా పని చేయించాలి? ప్రజల అవగాహనలో ఉన్న లోపమేమిటి? వారు స్థానికంగా ఉన్న వనరులను సిబ్బందిని మరింతగా ఉపయోగించడంలో గల అవరోధాలేమిటి? సిబ్బందికి గల నిముఖత? నాయకత్వ లోపమా? సాంకేతిక వైఫల్యమా? ఇది సరిచేస్తూ సమన్వయిస్తూ ప్రజలమధ్యే చర్చిస్తూ ముందడుగు వేయడమే అభివృద్ధి. గ్రామంలో సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం పోయి - పిటిషన్లు పట్టుకొని తిరగడంవల్ల నాయకులను ఆశ్రయించడంవల్ల గ్రామాలు బలపడవు. సమిష్టి కృషిలో గ్రామ శ్రేయస్సును కాపాడినపుడే మనం ప్రజాస్వామ్యంలో నిజమైన భాగస్వాముల మౌతాం. మన గ్రామంలో చుట్టూ వనరులను రక్షించే అధికారం మనదేనని నిరూపించుకోగలుగుతాం. ఈ వ్యవస్థలోని మందకొడితనాన్ని తలబిరుసును గ్రామప్రజలు ఐక్యంగాఉన్నప్పుడు తప్పక వంచగలరు. అందులో ఎదురుదెబ్బలు తినడం తప్పదు. కాని వాటినిబట్టి పాఠాలు నేర్చుకొన్నప్పుడే ఈ అడవులు - ఈ భూములు - ఈ వనరులు మనవౌతాయి. భద్రంగా ముందు తరాలకు అందుతాయి. ప్రణాళికలు ప్రజలకోసం మారతాయి.

మన్యప్రాంత చైతన్య యాత్ర
తూర్పు గోదావరి.

---

ప్రకాష్ ప్రింటింగ్ వర్క్సు, అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి-3.